జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 42 3 -7-2025 గురువారం పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర

### తేదీలను ఖరారు చేసిన పూజారులు



ములుగు,(జూలై 2 (సందేశం టైమ్స్)): తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర తేదీలు ఖరారు అయ్యాయి. మేడారంలో సమ్మక్క, సారాలమ్మ మహా జాతర తేదీలను అక్కడి పూజారుల సంఘం ప్రకటించింది. 2026 జనవరి 28వ తేదీన(బుధవారం) శ్రీ సారాలమ్మ దేవత, 29న సమ్మక్క దేవతలు (గురువారం) వారివారి గద్దెల మీదకు చేరుకుంటారు. 30వ తేదీన (శుక్రవారం) మొక్కులు చెల్లించుట, 31వ తేదీన (శనివారం) సమ్మక్క, సారలమ్మ వనదేవతలు, గోవింద రాజు, పగిడిద్దరాజు దేవుళ్ల వన ప్రవేశం చేయడం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పూజారులు నిర్ణయించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పని చేయండి.. వైద్యులకు సీఎం విజ్ఞప్తి!

### ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తాం
- కొత్తగా అందుబాటులోకి 25 ప్రభుత్వ హాస్పిటల్స్
- వైద్య, ఆరోగ్య రంగానికి భారీగా బడ్జెట్ నిధులు
- హైదరాబాద్ ను మెడికల్ హబ్ గా మారుస్తాం

హైదరాబాద్ జూలై 2 (సందేశం టైమ్స్) : ఏడాదిలో ఏదో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని వైద్యులకు సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విదేశాల్లో ఉండే వైద్యులు కూడా అప్పుడప్పుడు హైదరాబాద్ వస్తున్నారని, వారు నిమ్స్ లాంటి ఆసుపత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తామని అంటూ త్వరలో మరో 25 ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. బంజారాహిల్స్‌లో నెలకొల్పిన ఏఐజీ ఆస్పత్రిని సీఎం నేడు ప్రారంభించారు.

మిగతా 2లో...

## సంచలన విషయాలు వెల్లడించిన ఈడీ

న్యూఢిల్లీ, (జూలై 2 (సందేశం టైమ్స్) నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోనియా, రాహుల్ గాంధీలకు సంబంధమున్న అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీ కోర్టులో ఈడీ తరఫు న్యాయవాది అదనపు సోలిసిటర్ జనరల్ వి. రాజు తన వాదనలు వినిపించారు. చాలా ఏళ్లుగా వీరు మోసపూరితంగా ఇలా అద్దె చెల్లించారన్నారు.అందుకు సంబంధించిన రశీదులను వీరు తయారు చేశారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సూచనల మేరకే



ఈ నగదును వీరు ఇలా ఏజేఎల్‌కు బదిలీ చేశారని కోర్టుకు విన్నవించారు. ఇదే తరహాలో.. అంటే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల సూచనల మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నిధులు సైతం దారి మళ్లించారని వివరించారు. ఇటువంటి మోసపూరిత మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నేరమని ఈడీ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## అహంకారంతో మాట్లాడితే అధఃపాతాళానికి తొక్కేస్తారు బిడ్డా..

### సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు హెచ్చరిక




హైదరాబాద్ :జూలై 2 (సందేశం టైమ్స్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అహంకారంతో మాట్లాడితే ఈ రాష్ట్ర ప్రజలు అధఃపాతాళానికి తొక్కేస్తారు బిడ్డా అని సీఎంను హరీశ్‌రావు హెచ్చరించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.సీఎం పదవిని అందరం గౌరవిస్తాం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతతో మాట్లాడుతాడు, నిజాలు మాట్లాడుతాడు అని విశ్వసిస్తాం.

మిగతా 2లో...

### రోశయ్యపై మమకారం!

## ఇక అఫిషియల్ గా మాజీ సీఎం జయంతి వేడుకలు



- తెలంగాణలో జూలై 4న అధికారిక జయంతి
- ఉత్తర్వులు జారీచేసిన రేవంత్ సర్కార్
- లక్డీకాపూల్ చౌరస్తాలో విగ్రహం ఏర్పాటు
- రోశయ్య స్ట్రీట్‌గా ధరమ్ కరమ్ ఏరియాకు నామకరణం
- నేచర్ క్యూర్ ఆసుపత్రి పేరు కూడా మార్పు
- తెలంగాణ ప్రభుత్వంలో అరుదైన గౌరవం

జూలై 2 (సందేశం టైమ్స్): ఉమ్మడి ఎపిలో 16 సార్లు ఆర్థిక మంత్రిగా . ప్రజాపద్దుల శిల్పిగా.. శాసన సభలో ప్రతిపక్షం పాలిట వికట కవిగా సర్కారుకు గొంతు పెగలని ప్రశ్నలు సంధించే రాజకీయ దురంధరుడుగా.. శాంతి ప్రవచనలతో మృదుస్వభావిగా.. మాటల తూటాల జడివానతో.. మహోగ్ర పదాల రుధిర ధారతో.. ప్రత్యర్థి రాజకీయ నేతల గుండెల్లో జల్లు సృష్టించే.. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం పాత్రలోనూ ఈ పల్నాడు బిడ్డ ఎక్కడా తగ్గలేదు.

మిగతా 2లో...

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం..

### సిగాచి యాజమాన్యం ప్రకటన

హైదరాబాద్, జూలై 2 (సందేశం టైమ్స్): సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు.ప్రమాదంలో 40 మంది మృతి చెందారని, మరో 33 మందికి గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది.

# సంచలన విషయాలు వెల్లడించిన ఈడీ

ఇక ఈ కేసులో దాతలను సైతం ఈడీ ఇప్పటికే ప్రశ్నించిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ నేతలను సైతం విచారించిందని చెప్పారు. అలాగే షేర్ల బదిలీపై ప్రశ్నించాల్సి ఉందన్నారు. సుమన్ దుబే షేర్లను సోనియా గాంధీకి, ఆస్కార్ ఫెర్నాండేజ్ షేర్లను రాహుల్ గాంధీకి బదిలీ చేశారన్నారు. కానీ ఆ తర్వాత ఈ షేర్లను ఆస్కార్ ఫెర్నాండెజ్‌కు తిరిగి బదిలీ చేశారని సోదాహరణగా కోర్టుకు ఆయన వివరించారు. ఇవన్నీ నకిలీ లావాదేవీలని న్యాయవాది వి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే 2015 వరకు ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందారని.. వారిద్దరు సోనియా, రాహుల్ గాంధీలు మాత్రమేనని కోర్టుకు న్యాయవాది వి. రాజు తెలిపారు.స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ.. తన భావాలను ప్రతిబింబించే విధంగా ఒక పత్రికను ప్రారంభించాలని భావించింది. ఈ ఉద్దేశ్యంతో 1938లో ది నేషనల్ హెరాల్డ్ పత్రికను జవహర్ లాల్ నెహ్రు ప్రారంభించారు. దీనిని అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ ప్రచురణకర్తగా వ్యవహరించింది. దీంతో స్వాతంత్ర్యానికి పూర్వం ఈ పత్రిక కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైందిగా మారింది. ఈ పత్రిక ఆంగ్లంలోనే కాకుండా.. హిందీ, ఉర్దు భాషల్లో సైతం వెలువడేది.అయితే 2008లో రూ. 90 కోట్ల మేర అప్పుల కారణంగా.. ఈ పత్రిక మూతపడింది. అంతేకాకుండా.. ఈ పత్రిక ఆస్తులపై వివాదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో 2012లో బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్యన్ స్వామి.. ట్రయల్ కోర్టులో ఈ పత్రికపై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతరులు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%)ను స్వాధీనం చేసుకున్నారని.. తద్వారా దీని నుంచి రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా వారు పొందారని ఆరోపించారు.ఆ క్రమంలో సోనియా, రాహుల్, శ్యామ్ ప్రిటాడో, సుమన్ దూబే తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అంతేకాదు.. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఈ ఛార్జ్‌షీట్‌లో ఈడీ స్పష్టం చేసిన విషయం విదితమే.

## అహంకారంతో మాట్లాడితే అధఃపాతాళానికి తొక్కేస్తారు బిడ్డా.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు హెచ్చరిక

దురదృష్టం ఏంటంటే మన సీఎం రాజ్యాంగబద్ధమైన పదవిలో అంటూ అన్ని అబద్దాలు మాట్లాడుతున్నాడు. కుక్క తోక వంకర అన్నట్టు ప్రతిపక్షంలో ఉప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు అబద్దాలు మాట్లాడుతున్నాడు. తప్పులు, అబద్దాలు మాట్లాడినప్పుడు పాఠకులకు ప్రజలకు వాస్తవాలు చేరవేసే బాధ్యత మీడియాపై ఉంది. నిజాలను ప్రసారం చేసే గొప్పతనం మీడియాకు ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.నిన్న రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారు. వ్యక్తులు ముఖ్యం కాదు.. రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర హక్కులు ముఖ్యం. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. తెలంగాణను తెచ్చిన పార్టీ బీఆర్ఎస్. ఈ రాష్ట్రాన్ని పదేండ్లు పాలించి దేశానికి దిక్సూచిగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్. ప్రజలే కేంద్రంగా, రాష్ట్ర హక్కులే కేంద్రంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది. రాజకీయాలు కేంద్రంగా, బురదజల్లే విధంగా అబద్దాలు మాట్లాడుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాబట్టి నిజాలు ప్రజలకు అందించాలని మీడియాను కోరుతున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రగతి భవన్‌లో ప్రజెంటేషన్ అధికారిక హోదాలో ఇచ్చింది. కేవలం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పిలిచారు. సచివాలయం నుంచి, ఇరిగేషన్ శాఖ నుంచి వచ్చిన అధికారులు అక్కడి ప్రజెంటేషన్‌లో ఉన్నారు. మిగతా పార్టీలను పిలవాలి కదా..? నిన్న పీపీటీ హైదరాబాద్‌లో ఇచ్చినట్లు లేదు.. అమరావతిలో ఇచ్చినట్లు ఉంది. అది చూసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తయారు చేసిందా..? చంద్రబాబు పంపిండా..? అనే అనుమానం కలుగుతుంది. బనకచర్లను ఆపాలనే చిత్తశుద్ధి ఉంటే ఏపీ ప్రభుత్వం, చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలు, జలవనరులకు రాసిన లేఖలు, బనకచర్లను ముందుకు తీసుకుపోతున్న విధానం చూపించాలి. దాని గురించి ఎక్కడ పీపీటీలో చూపించలేదు. దానికి స్థానం దొరకలేదు. కాళేశ్వరం, పాలమూరు, డిండి, తుమ్మిళ్ల లిఫ్ట్‌ను బాబు అడ్డుకున్నారు. వాటిని ఎందుకు పీపీటీలో చూపించలేదు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.బనచర్ల కట్టే బాబేమో బంగారు లాగా కనబడుతుంది రేవంత్ రెడ్డికి. బనకచర్లను ఆపాలని పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ సచ్చిన పాములాగా కనబడుతుంది. సచ్చిన పాము అయితే కలలో కూడా బీఆర్ఎస్‌ను ఎందుకు కలవరిస్తున్నావు. కేసీఆర్ పేరెత్తకుండా ఒక్క సమావేశంలో కూడా రేవంత్ రెడ్డి మాట్లాడడు. నిద్రలో కూడా నీకు గులాంబీ జెండాను కనబడుతుంది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో పదకొండున్నర ఏండ్ల నుంచి అధికారానికి దూరంగా ఉంది. అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. అనేక శాసనసభల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు గెలవలేదు. కొన్ని రాష్ట్రాల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేదు. అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ సచ్చిన పాము అవుతందా..? నీ అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతు అయ్యింది. సచ్చినపాము లాంటి చవకబారు ముచ్చట్లు మాకు కాదు రాహుల్ గాంధీకి చెప్పుకో. నీవు సీఎం అయ్యాక నీ సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గెలిచాం. అహంకారంతో మాట్లాడితే అధఃపాతాళానికి ప్రజలు తొక్కేస్తారు బిడ్డా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పని చేయండి.. వైద్యులకు సీఎం విజ్ఞప్తి!

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. తెలంగాణ, హైదరాబాద్‌కు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన భారతరత్నకు అర్హులని రేవంత్ అన్నారు.. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స కోసం 66 దేశాల నుంచి రోగులు రావడం మనకు గర్వకారణమన్నారు..తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని,. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందన్నారు రేవంత్. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. విద్యా వైద్యంకి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు, రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా

## సి ఎం ఆర్ ఆఫ్ చెక్కును మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్ అందజేశారు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2జూన్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామనికి చెందిన మంగలి లింగం కు ఈ రోజు మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివశరణ్ సి ఎం ఆర్ ఆఫ్ చెక్కును మంగలి లింగం కు అందజేశారు.ఈ సందర్బంగా శివశరణ్ మాట్లాడుతూ సి ఎం ఆర్ ఆఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు వారికి ఎటువంటి అన్యారోగ్యం కలిగిన వైద్యం చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిది ఎంతో భరోసానిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ బస్వరాజు, మాజీ విద్య కమిటీచైర్మన్ జుట్టు నర్సిములు, మాజీ ఉపసర్పంచ్ మంగలి వీరయ్య, మంగలి సిద్దయ్య, శ్రీనివాస్, నాగల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై ఆగిన వర్షపు నీళ్లను తొలగించి మానవత్వం చాటుకున్న



## ౦-నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా 2జులై సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలో బోరంచ నుండి లింగంపల్లి వెళ్లే దారిలో బోరంచ గ్రామ శివారులో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలో నీరు నిలవడం తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం తెలుసుకొని బోరంచ గ్రామానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ స్వయంగా వర్షం నీరు తొలగించారు.అనంతరం అయన మాట్లాడుతూ... బోరంచ గ్రామ నుండి సిందోల్ వెళ్లేదారిలో బోరంచ గ్రామ శివారులో సీసీ రోడ్లు మరియు బీట్ రోడ్డు మధ్యలో గుంతలు ఉండడం తో గుంతలో నీరు నిలవడం జరుగుతుందని ఈ సమస్యకు పరిష్కారం వెంటనే జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సంబంధించిన అధికారులకు ఆదేశాల లను ఇవ్వాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్,గ్రామ పెద్దలు గ్రామస్థులు తరపున ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం.. సిగాచి యాజమాన్యం ప్రకటన



SIGACHI INDUSTRIES LIMITED
CIN : L24110TG1989PLC009497

SIGACHI Experience Excellence.

To,

Date: July 02, 2025

| The Manager<br>BSE Limited<br>P. J. Towers, Dalal Street<br>Mumbai-400001<br>(BSE Scrip Code: 543389) | The Manager,<br>National Stock Exchange of India Limited,<br>Exchange Plaza, Bandra Kurla Complex,<br>Bandra (E), Mumbai- 400051.<br>(NSE Symbol: SIGACHI) |
|---|---|

Dear Sir/Madam,

Sub: Press Release- Fire Incident at Hyderabad

Hyderabad, July 2, 2025: It is with anguish that we share details of the accident that occurred at the Sigachi Industries facility in Pashamylaram, Telangana, resulting in the loss of 40 valued team members and one that left over 33 injured. Our thoughts are with those affected by this tragic accident.

Since the time of the accident, we have been coordinating the emergency response, family support, and extending cooperation with the investigation and compliance efforts. Sigachi Industries Ltd has committed to an ex-gratia compensation of INR 1-Crore to the families of the deceased, while those injured will receive full medical and rehabilitation support.

As we await the results of the investigation, we would like to clarify that the accident was not caused by a reactor explosion at the plant, as mentioned in sections of the media. We will continue to send updates as we receive information from the investigations.

Our plant operations will remain temporarily suspended for approximately 90 days.

We request you to reach out to our team:
Sudarshan Dundigal +91-9246371566, vartikapr@gmail.com and Farooque Shaikh +91-9594777764, farooque@the-practice.net for any further questions and information.
We will continue to share updates and developments that are within the boundaries of the investigation.

Thanking you.

Yours Faithfully,
For Sigachi Industries Limited

Vivek Kumar (Digitally signed by Vivek Kumar Date: 2025.07.02 11:50:28 +05'30')

Vivek Kumar
Company Secretary & Compliance Officer

Registered Office
#229/1 & 90, 2nd Floor, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad-49, Telangana State, India
Customer Service +91 40 40114874-76, E-mail: info@sigachi.com, URL: www.sigachi.com

Corporate Office
Plot No. G57/2, Industrial Park, Sultanpur, Hyderabad, Sangareddy (Dist), Telangana - 502319.
Tel No.: +91-8455-242055 / 56 / 57, E-mail: enquiry@sigachi.com, URL: www.sigachi.com

సందేశం టైమ్స్: జులై 2: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు.

ప్రమాదంలో 40 మంది మృతి చెందారని, మరో 33 మందికి గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది.

కాగా.. నిన్న (మంగళవారం) పాశమైలారంలో ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిగాచి కంపెనీపై కఠిన చర్యలు తీసుకుంటామని, మానవీయకోణంలో చనిపోయిన వారి కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ కోటి రూపాయలను కంపెనీ ద్వారా బాధితులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే 48 గంటలు గడిచినప్పటికీ కంపెనీ ఎండీ ఘటనా స్థలికి రాకపోవడంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఈ క్రమంలో ఈరోజు సిగాచి కంపెనీ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. చనిపోయిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వడంతో పాటు క్షతగాత్రులకు వైద్య ఖర్చులను తామే భరిస్తామని సిగాచి యాజమాన్యం పేర్కొంది..

# విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

వికారాబాద్ సందేశం టైమ్స్: జులై 2 హనుమాన్ దేవాలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ నేతలు కోరారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ఐటిఐ శిక్షణ కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయం లో విగ్రహాన్ని రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈవిషయాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకులు, వికారాబాద్ పట్టణ హిందూ బంధువులు దేవాలయం వద్ద చేరుకొని జరిగిన సంఘటనను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వికారాబాద్‌లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా దారుణమని వారు పేర్కొన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసు వారు పూర్తి దర్యాప్తు చేసి ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## పోలవరం పునరావాసం కాగితాలకే పరిమితమా

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సుమారు అయిదు లక్షల మందిలో మూడు లక్షల మంది ఆదివాసులే! ప్రాజెక్టు రాకముందు వరకూ వారికి ఇదేమిటో ఏమాత్రం తెలియదు. తమ గ్రామాలు, అడవులు, నదులు, వాగులు... మొత్తంగా తమ జీవన ప్రపంచంలో నుంచే వారు హఠాత్తుగా గెంటివేయబడినారు. ప్రాజెక్టు ప్రారంభమై ఇరవయ్యేళ్ళు గడిచాయి. ఒక లక్ష ఆరు వేల కుటుంబాలలో కేవలం 13వేల కుటుంబాలకే కాగితాలపై పునరావాసం కల్పించారు. వీరిలో కూడా కొందరికి ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ %ఉ% రీసెటిల్మెంట్) పరిహారాలు అందితే, కొందరికి వాళ్ళ ఇళ్ళ నష్ట పరిహారాలు కూడా అంద లేదు. కత్తెనపల్లి గ్రామంలో 70 కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ఇళ్ళకు నష్టపరిహారం కానీ, ఆర్ అండ్ ఆర్ పరిహారం కానీ ఈ రోజుకూ అందలేదు. కొండమొదలు పంచాయితీకి చెందిన నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని మొత్తం 500 కుటుంబాలలో 87 మందికి అన్ని అర్హతలు ఉన్నా నష్టపరిహారాలు, ఆర్ అండ్ ఆర్ పరిహారాలు అందలేదు. వారి వారి గ్రామాల నుంచి ఖాళీ చేయించడానికి అధికారులు ఎన్నో మాయమాటలు చెప్పారు. "మీరు ముందు ఖాళీ చేయండి, మీ డబ్బులు మీకు పడతాయ"ని చెప్పారు. బలవంతంగా ప్రజలను తరలించారు. గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేసారు. రేషన్ ఆపివేసారు, వైద్య సహాయకులను గ్రామాలకు వెళ్ళకుండా ఆపివేసారు. ఆదివాసులు ఖాళీ చేసి వచ్చాక ఇప్పుడు– "పోర్టల్ ఓపెన్ కావడం లేదు. అది ఓపెన్ అయినప్పుడు మీకు డబ్బులు పడతా"యని చెప్తున్నారు. చివరకు తమ భూములను, తమ అడవినీ కోల్పోయిన ఆదివాసులు ఈ కాలనీలలోకి వచ్చారు. దున్ను కోవడానికి భూమిలేదు. అడవి లేదు, కూలిపనులు తప్ప మార్గం లేదు. వీరంతా ఇప్పుడు తీవ్ర శ్రమదోపిడీకి గురౌతున్నారు. మహిళలు అర్ధరాత్రి పనుల కోసం చాలా దూరాలు ప్రయాణించి మరలా సాయంత్రాలకు ఇళ్ళకు చేరుతున్నారు.అక్కడా కూలీ ఎగవేతలు జరుగుతున్నాయి. నిరాశ నిస్పృహలతో తాగుడుకు బానిసలవుతున్నారు. పునరావాస కాలనీలలోకి తరలించే వరకూ ప్రతి ఆదివాసీ కుటుంబమూ రైతు కుటుంబమే. ఆదివాసులను రైతు జీవితం నుంచి తొలగించి వారిని చౌక కూలీలుగా మార్చడమే ఇప్పుడు పునరావాసంలో వెల్లడవుతున్న అసలు నీతి! ఆదివాసులకు భూమే ఆత్మవిశ్వాసం. వారి భూమి హక్కులు కాలరాచే ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు, 2015లో హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొన్నారు. అధికారులు "మీరు కేసులు వెనక్కి తీసుకొంటే మీ భూములు 426 ఎకరాలు కొనుగోలు చేసి అప్పగిస్తాం" అని చెప్పారు. దీనికోసం ఒక అవగాహనపూర్వక ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకొందామని చెప్పారు. మీరు ఇదే విషయంగా, హైకోర్టులో చెపితే మేము అంగీకరిస్తామని ఆదివాసులు చెప్పారు. అలా 22-6-2017న ప్రభుత్వం వారితో ఒక ఎం.ఓ.యు.ను కుదుర్చుకుంది. చెప్పిన విధంగానే ఆదివాసులు హైకోర్టులోని నాలుగు కేసులను ఉపసంహరించుకొన్నారు. ఇది జరిగి ఎనిమిదేళ్ళు అవుతున్నా, భూములలో ఒక్క సెంటు కూడా ఈ రోజుకూ ఆదివాసులకు ఇవ్వలేదు. అయినా ఆదివాసులు, వారి నాయకులు నిరంతరం గిరిజన సంఘ నాయకత్వాన పోరాడుతూనే వస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వం భూములకు నోటిఫికేషన్లు ఇచ్చింది. భూముల కొనుగోలు కోసం రూ.43కోట్లు కేటాయించింది. 426 ఎకరాలలో 167 ఎకరాలు ఇప్పటికే సేకరించింది. కానీ ఈ తొలకరి నాటికి మొదటి విడతగా ఈ భూములనైనా ఇమ్మని ఆదివాసులు కోరుతున్నారు. పంచాయతీ కేంద్రానికి 2కి.మీ.లో దూరంలో ఉండి, 500మందికి పైగా ఓటర్లు ఉన్న ఆదివాసీ గూడేలను ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలన్న జి.ఓ. ఎం.ఎస్.63 ప్రకారం కొండమొదలు పెదకాలని (నేలదోనెలపాడు), పెదభీంపల్లి – 3 కాలనీ తదితర కాలనీలను ప్రత్యేక ఆదివాసీ పంచాయితీలుగా వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి. ఇప్పుడు ఒక పంచాయితీ లోని గ్రామాలు దూరంగా విడిపోయాయి. వాటికి నిధులను ప్రభుత్వం కేటాయించనందున తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఆ విధంగా ప్రత్యేక పంచాయితీలు ఏర్పరచాలని అక్టోబరు 2024 లోనే గ్రామసభలు తీర్మానాలు చేసి పంపాయి. కనుక జీవో 63ను అమలు చేయాలి. పోలవరం నిర్వాసితుల కష్టాలు, బాధలు లోతైనవి. ఆదివాసీలలో ఒక తెగ తమ పూర్తి ఉనికిని కోల్పోయిన తీవ్రమైన సంక్షోభం ఇది. భూమి, వనరులపై జీవించే అవకాశం ఆదివాసుల జీవితాలకు కీలకం. పోలవరం నిర్వాసితుల మౌలిక సమస్యను అర్థం చేసుకొని, దాన్ని పరిష్కరించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకోవాలి.

# ఆదిలోనే వర్షాభావం



- జూన్లో ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షం
- సీమలో 5, దక్షిణాంధ్రలో 2, ఉత్తరాంధ్రలో 1

అమరావతి జూలై 2(సందేశం టైమ్స్) : ఈ మారు ఖరీఫ్ ప్రారంభంలోనే రాష్ట్రాన్ని వర్షాభావం వెంటాడుతోంది. జూన్ మాసంలో ఎనిమిది జిల్లాల్లో సాధారణస్థాయి కంటే తక్కువ వర్షం నమోదైంది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, దక్షిణాంధ్రలో పల్నాడు, నెల్లూరు, రాయలసీమలో అనంతపురం, కర్నూలు, నంద్యాల మినహా తతిమ్మా జిల్లాల్లో వర్షాభావం నెలకొంది. ఆదిలోనే వర్షాభావం ఎదురుకావడంతో ఆయా ప్రాంతాల్లో పంటల సేద్యం దాదాపు నిలిచిపోయింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఎప్పటి కంటే కాస్తంత ముందుగా మే 26, 27 తేదీల్లో రాష్ట్రాన్ని పలకరించడంతో ఖరీఫ్ పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి. అంత లోనే రుతుపవనాలు సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిరిగి వారం రోజులుగా రుతుపవనాల్లో కదలిక రావడంతోపాటు అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాల వలన కొద్దిపాటి వానలు కురుస్తున్నాయి. కాగా రుతుపవనాల ఆగమనంతో సీజన్ మొదటి నెల జూన్లో సాధా రణ వర్షం పడటం కద్దు. కానీ ఈ తడవ ఎనిమిది జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. అల్లూరి, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల సగటు లెక్కల ప్రకారం వర్షాభావానికి దగ్గరగా ఉన్నాయి. ఏ.పి. వ్యాప్తంగా జూన్ 1 నుంచి జులై 1 వరకు సాధారణ వర్షం 86.46 మిల్లీమీటర్లు కాగా 76.47 మిమీ పడింది. లోటు 11.55 శాతం. సాంకేతికంగా రాష్ట్రంలో సగటున సాధారణ వర్షం కురిసినట్లు కనిపిస్తోంది. మొత్తం 26 జిల్లాలుండగా ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా అన్నమయ్య జిల్లాలో 54.69 శాతం తక్కువ వర్షం పడింది. సాధారణం కంటే ఎక్కువ వర్షం తొమ్మిది జిల్లాల్లో కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో 70.72 శాతం ఎక్కువ వర్షం నమోదైంది. తతిమ్మా తొమ్మిది జిల్లాల్లో సాధారణ స్థాయిలో వానలు పడ్డాయి. ఈ ఏడాది అనంతపురంలో సాధారణం కంటే ఎక్కువ వర్షం పడింది. జూన్లో లో ఆ జిల్లాలో మామూలుగా 41.85 మిమీ వర్షం పడాల్సి ఉండగా 54.73 మిమీ పడింది. రాయలసీమలో వేరుశనగ రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా సబ్సిడీపై అందిస్తున్న విత్తనాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఇతర మెట్ట పంటల సేద్యం సైతం నెమ్మదిగానే కొనసాగుతోంది.

# ప్లాట్ల నిర్వహణ బాధ్యత స్థానికులకే

- సిఆర్డిఎ రీజియన్లో తాజా భూసమీకరణ
- రెసిడెన్షియల్ అసోసియేషన్కు యూజర్ ఛార్జీల వసూలు బాధ్యత
- కొత్త రూల్స్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఆరునెలల్లో ప్రక్రియ పూర్తి

అమరావతి జూలై 2(సందేశం టైమ్స్) : "రాజధాని పరిధిలో కొత్తగా సమీకరించే భూముల నుండి తీసుకునే ప్లాట్ల నిర్వహణ కమిషనర్ గుర్తించిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లేదా స్థానిక సంస్థ యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ద్వారా నిర్వహించాలి""సమీకరించిన భూములపై సర్వహక్కులూ కమిషనర్వే, మరలా తిరిగి తీసుకోబోమని ముందుగానే రైతులు ధృవీకరించాలి""భూములిచ్చే రైతులు ఆన్లైన్ పద్ధతిలో ఆధార్ గుర్తింపు ఓటిపి ద్వారా తిరిగి తీసుకోవడానికి వీల్లేని వద్ధతుల్లో భూములు అప్పగించడంతోపాటు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నట్లు వేలిముద్ర వేయాలి" ఇవి సిఆర్డిఏ పరిధిలో పూలింగుకు తీసుకోబోయే భూముల్లో అమలు చేయనున్న కొత్త నిబంధనలు. ప్రస్తుతం అమరావతి రాజధాని 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో కాకుండా అదనంగా భూములు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలోనూ కొత్త రూల్స్కు ఆమోదం తెలిపారు. కొత్త రూల్స్కు సంబంధించిన ఉత్తర్వులను పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్కుమార్ మంగళవారం విడుదల చేశారు. ప్రజా రాజధాని పరిధిలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయాలు, పోర్టులు ఇతర సదుపాయాలు కల్పించేందుకు వీలుగా అదనపు భూములు సమీకరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న క్యాపిటల్ సిటీ ఏరియాను మినహాయించి మిగిలిన రీజియన్ పరిధిలో సమీకరించే భూములకు ఈ నిబంధనలు వర్తింపజేయనున్నారు. దీన్ని ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ భూ సమీకరణ పథకం రూల్స్ 2025గా దీన్ని పిలవనున్నారు.

# తిరుమలలో డీజిల్ బస్సులకు చెక్

- త్వరలో భారీగా ఎలక్ట్రిక్ బస్సులు
- మంగళం డిపోలో ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు



తిరుమల జూలై 2(సందేశం టైమ్స్) : తిరుమల ఘాట్ రోడ్డులో బస్సుల పొగ, ధ్వని కాలుష్యం నుంచి యాత్రికులకు ఉపశమనం కలగనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని భారీ ఎత్తున పెంచుతున్నాయి. వాయు, శబ్ద కాలుష్యానికి గురయ్యే ఆధ్యాత్మిక క్షేత్రాల్లో వీటి అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం.. తిరుమల– తిరుపతి మధ్య ప్రయాణించే వాహనాల వరంగా ఎలక్ట్రిక్ బస్సులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తిరుమలలో 50 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. ఇవి ఘాట్ రోడ్డుల్లో తిరుగుతున్నాయి. వీటితోపాటు మరో 300 ఎలక్ట్రిక్ బస్సులు తిరుమలకు వలు విడతల్లో తిరుమలకు చేరుకోనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొవచ్చిన ప్రధాన మంత్రి ఈ–బస్ సేవా పథకం కింద రాష్ట్రానికి ఇప్పటికే 750 విద్యుత్ బస్సులు కేటాయించింది. వీటిల్లో 50 బస్సులను తిరుమల– తిరుపతికి కేటాయించారు. 300 విద్యుత్ బస్సులను తిరుమలకు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత నెల కేంద్ర గృహ, వట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రికి లేఖ రాశారు. దీనికి సానుకూల స్పందన వచ్చింది. దీనిలో భాగంగా తొలి దశలో కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే 50 బస్సులను మంగళం డిపోకు కేటాయించనున్నారు. భవిష్యత్తులో తిరుమలకు రానున్న 300 బస్సుల్లో 150 బస్సులను తిరుమల డిపోకు, అలిపిరి డిపోకు 50, తిరుపతిలో నిర్మించే కొత బస్ డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిం చనున్నారు. శ్రీకాళహస్తి– తిరుపతి మధ్య మరో 50 బస్సులు నడిపేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. తిరుమలకు భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిస్తుండడంతో, సుమారు 150 బస్సులకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, ఇతర సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఐదెకరాల స్థలం అవసరం ఉంటుందని అంచనా వేశారు. తిరుమలలో విద్యుత్ బస్సులకు అవసరమైన ప్రత్యేక డిపో కోసం స్థల పరిశీలన కూడా పూర్తి చేసినట్లు ఆర్టీసి అధికారులు వెల్లడించారు. త్వరలోనే 50 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్న మంగళం డిపోలో ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు చేస్తున్నామని, బస్సులు వచ్చేలోగా ఈ పనులు పూర్తి చేస్తామని అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడాల్సి ఉందని వెల్లడించారు.

# ఘనంగా ద్రౌపదీ కల్యాణం



కార్వేటినగరం: జూలై 2(సందేశం టైమ్స్) : మండల కేంద్రం కార్వేటినగరంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న మహా భారత వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీద్రౌపదీ, ధర్మరాజుల స్వామివారి కళ్యాణాన్ని వేదపండితులు వేద మంత్రాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రౌపదీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగించారు. దీంతో మొక్కులున్న భక్తులు అమ్మవారికి వడిబాల సమర్పించుకున్నారు. ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపానికి అమ్మవారిని తీసుకొచ్చి ధర్మరాజులు, బీమ, అర్జున, నకుల, సహదేవు ఉత్సవ మూర్తులతో పాటు శ్రీకృష్ణుని సమిక్షంలో స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు వేద మంత్రాల నడుమ ముత్యాల తలంభరాలు పోసి, కనుల విందుగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింవచారు. కళ్యాణోత్సవానికి రెడ్డి కులస్తులు ఉభయదారులు వ్యవహరించారు. దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం విజయమ్మ(పాండిచ్చేరి) కుటుంబ సభ్యులు, అన్నదానం నిర్వహించారు. రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్డి కులస్తులు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రవియాదవు. ప్రధాన కార్యదర్శి గౌతంరాజు,ఉపాధ్యాక్షుడు కట్లరవిరెడ్డి. కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధిపతి సాయిరాయల్, భక్తులు. పలువురు పాల్గొన్నారు.

# 4న జాబ్ మేళా



హిందూపురం జూలై 2(సందేశం టైమ్స్) : : హిందూపురం పట్టణంలోని ఎన్ఎస్పిఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తెలిపారు. కళాశాలలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన యువతీ,యువకులు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. దాదాపు 15 కంపెనీలకు సంబంధించిన హెచ్ఆర్లు జాబ్మేళాలో పాల్గొనిఅర్హులైన యువతీ,యువకులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.ప్రగతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, కౌన్సిలర్ సతీష్, కళాశాల ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ రవి నాయక్, అధ్యాపకులు ఎల్.ఆర్.రమేష్, పార్వతి, ప్రకాష్ రావు, అశ్వర్థప్ప, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం: డీఈవో



కంచిలి, జూలై 2(సందేశం టైమ్స్) : పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని జిల్లా విధ్యాశాఖాధికారి తిరుమల చైతన్య కోరారు. కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల పరిధిలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం మెనూ తప్పనిసరిగా అమలుచేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషిచేయాలని కోరారు. పురుషోత్తపురం ప్రభుత్వ పాఠశాలలో గతంలో 17మంది ఉండగా, ఈఏడాది 45 మందికి విద్యార్థుల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వారికి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.అలాగే హెచ్ఎం శారద, ఉపాధ్యాయుడు నల్లాన రవికుమార్ను డీఈవో అభినందించారు.అనంతరం ఎస్ఆర్సీ పురం పాఠశాలన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, ధనుంజయ మజ్జి, కె.అప్పారావు, ఎస్.జోరాడు,హెచ్ఎం చాణక్య పాల్గొన్నారు.

# డెంగీ వ్యాధి నిర్ధారణ, లక్షణాలపై అవగాహన



అంబాజీపేట జూలై 2(సందేశం టైమ్స్) : : డెంగీ వ్యాధి వైరస్ సూక్ష్మజీవి ద్వారా సంక్రమిస్తుందని పేర్కొన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట పిహెచ్సి ఆధ్వర్యంలో డెంగీ వ్యాధి నిర్ధారణ, లక్షణాలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సంబంధిత కరపత్రాలను ఎంపిపి డి.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. వైద్యాధికారి కెఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎడిఎస్ దోమకాటు ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని చిన్నగా నలుపు, తెలుపు మచ్చలు కలిగిన వాటిని టైగర్ దోమలంటారు. రక్త పరీక్ష మెక్ ఎలిసా టెస్ట్ ద్వారా వ్యాధి నిర్ధారించవచ్చని డెంగీ జ్వరం, హేమ రేజి జ్వరం, డెంగీ షాక్ సింగ్రోమ్ రకాలు గల ఈ వ్యాధి హఠాత్తుగా వచ్చి తీవ్రమైన జ్వరంతో మొదలై కళ్ళు కదిరించలేని పరిస్థితితో ఎముకలోను కండరాలలోనూ నొప్పి శరీరంపై క్రాస్ వస్తాయి. దోమ తెరలు వాడటం, పరిసరాలు లో నీటి నిల్వలు లేకుండా డ్రై డే ఫ్రై డే రోజున పాటించవలెనని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ బి.అప్పారావు, జెవిఎస్ అర్ ప్రసాద్,పిహెచ్సి వైద్య సిబ్బంది ఎఎన్ఎమ్, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



జూలై 2(సందేశం టైమ్స్) : విశాఖను రాష్ట్ర ఆర్థిక రాజధానిగా తయారుచేయాలని సీఎం చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, ఆ దిశగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్గార్గ్కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ కమిషనర్గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన కేతన్గార్గ్ను పల్లా శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ నగర అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే పల్లా వెంట మేయర్ పీలా శ్రీనివాసరావు, పార్టీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

# రైతుల పట్ల అలసత్వం తగదు : పీడీ

పెనుకొండ : డ్రిప్, స్ప్రింక్లర్ల విషయంలో రైతుల పట్ల అలసత్వం వహించొద్దని ఎపిఎంఐపి పీడీ సుదర్శన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని డిహెచ్ఒ కార్యాలయంలో ఎంఐ కంపెనీల డీసీఒ డీలర్లకు శిక్షణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైతులకు అందించాల్సిన డ్రిప్ పరికరాలు, సరఫరా తదితర అంశాలపై చర్చించారు. 2025-26 ఏడాది కి సంబంధించి డ్రిప్, స్ప్రింక్లర్లుకావలసిన రైతుల వివరాలు ఆర్ఎస్కెల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి నాన్ సబ్సిడీ నగదు కేవలం ఫోన్ పే లింక్ ద్వారా మాత్రమే డీడీలు కట్టించాలని సూచించారు. ఎంఐ కంపెనీల డిసిఒలు, డీలర్లు త్వరితగతిన సంబంధించి పనులు పూర్తి చేయాలని, ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని హెచ్చరించారు.

# మాస్టర్ ప్లాన్-2041పై సమీక్ష

## అవసరమైన మార్పులు చేపట్టేందుకు అధికారుల కసరత్తు

**ప్రతి అభ్యంతరానికి పక్కాగా సమాధానం**
**ఏడుగురిలో టెక్నికల్ కమిటీ నియామకం**
**ప్రజలకు అవగాహన కల్పించే దిశగా యత్నం**



(విశాఖపట్నం- జూలై 2(సందేశం టైమ్స్) : ): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) రూపొందించిన మాస్టర్ ప్లాన్-2041ను పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు, అవసరమైన మార్పులు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్లో అనేక తప్పులు చోటుచేసుకున్నాయి. ఆ పార్టీ నాయకుల రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు అనుకూలంగా రహదారులను మార్చుకున్నారు. విశాఖ నుంచి భీమిలి మీదుగా భోగాపురం వెళ్లే కోస్టల్ కారిడార్ను నేరెళ్లవలస వద్ద లోపలకు తీసుకువెళ్లి వైసీపీ నాయకుల భూములకు లబ్ధి కలిగేలా చేసుకున్నారు. భీమిలి పట్టణంలో పురాతన నిర్మాణాలు పోకూడదనే ఉద్దేశంతో అలా చేశామని చెప్పుకున్నారు. భోగాపురం ప్రాంతంలో అయితే చెరువులు, వాగులు మీదుగా మాస్టర్ ప్లాన్ రహదారులను ప్రతిపాదించారు. ప్రభుత్వ సంస్థలే నీటి వనరులను కాపాడకపోతే ఎలా? అని విమర్శలు వెల్లువెత్తాయి. వీటిపై అప్పట్లోనే అభ్యంతరాలు స్వీకరించగా 19,460 మంది ఫిర్యాదులు చేశారు. వాటిలో వేళ్లపై లెక్క పెట్టగలిగిన సంఖ్యలోనే దిద్దుబాట్లు చేసి, మిగిలిన వాటిని పక్కన పడేశారు. అత్యధికుల అభ్యంతరాలకు న్యాయం జరగలేదు.కొత్త ప్రభుత్వం వచ్చాక వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లో ఎక్కువగా మాస్టర్ప్లాన్పైనే ఫిర్యాదులు రావడంతో ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక శాఖ మంత్రి నారాయణతో చర్చించి మాస్టర్ ప్లాన్-2041పై మళ్లీ అభ్యంతరాలు స్వీకరించాలని నిర్ణయించి ఆ ప్రక్రియ ప్రారంభించారు. అయితే నగరంలో ఏ రహదారులను ఎంత మేరకు విస్తరిస్తున్నారనే విషయం చాలామందికి తెలియదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆ రంగంలో ఆసక్తి కలిగిన ప్రజా ప్రతినిధులు మాత్రమే పూర్తి వివరాలు తెలుసుకొని వారి పనులు పూర్తి చేసుకోగలిగారు. ఇప్పుడు ప్రభుత్వం మరోసారి అభ్యంతరాలకు అవకాశం ఇచ్చినందున ఎక్కడెక్కడ ఏయే మార్పులు జరుగుతున్నాయో ప్రజలకు తెలియజేయాలని పలువురు డిమాండ్ చేయడంతో వీఎంఆర్డీఏ అధికారులు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో జీవీఎంసీ కార్పొరేటర్లకు కూడా ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు.

# ప్రవేశాలకు ‘ఆధారం’ లేదు

## ఆధార్ లేని విద్యార్థులు 500కి పైగానే

## జిల్లా వ్యాప్తంగా 7 పాఠశాలల్లో కేంద్రాలు

తిరుపతి( జూలై 2(సందేశం టైమ్స్) : జిల్లాలో 1, 2 తరగతులకు సంబంధించి 500 మందికి పైగా విద్యార్థులకు ఇప్పటికీ ఆధార్ కార్డులు లేనట్టు విద్యాశాఖాధికారులు గుర్తించారు. 1, 2 తరగతుల్లో ప్రవేశాలకు వస్తున్నవారిలో అత్యధిక శాతం మందికి ఆధార్ లేకపోవడంతో ప్రవేశాల లెక్కలు నమోదు కావడంలేదు. ఆయా విద్యార్థులను ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా చేర్చలేక పోతున్నారు. ముఖ్యంగా యుడైస్ నమోదు కావడంలేదు. దీంతో ఇప్పటి వరకు 1, 2 తరగతుల్లో ఎంత మంది చేరారనే లెక్కలు తేలడం లేదు. ఈ క్రమంలో ఏడు పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాల ఏర్పాటుకు డీఈవో కేవీఎన్ కుమార్ చర్యలు తీసుకున్నారు. తిరుచానూరు జడ్పీ హైస్కూల్, తిరుపతి అర్బన్ ఎస్వీజేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్, శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జడ్పీ హైస్కూల్, పుత్తూరు బాలికల జడ్పీ హైస్కూల్లో, గూడూరులోని జడ్పీ బాలికల, బాలుర పాఠశాలలు, నాయుడుపేటలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టు




రాయచోటి, జూలై 2(సందేశం టైమ్స్) : : అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. కేరళలోని మేళపలయంకు చెందిన అబూబక్కర్, మొహమ్మద్ అలీ అలియాస్ యూసఫ్ అన్నదమ్ములు. అనేక ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొని గత 30ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్న వీరిద్దరినీ తమిళనాడు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 1995 నుంచి పరారీలో ఉన్న అబూబక్కర్‌పై అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన కేసులు ఉన్నాయి. ఇతను రాయచోటి పట్టణం కొత్తపల్లె ఉర్దూ పాఠశాల ఎదురుగా అమానుల్లా పేరుతో చిల్లర దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్థానికులు ఇతడిని కేరళ కుట్టీగా పిలుస్తారు. ఇక మొహమ్మద్ అలీ 1999లో తమిళనాడు, కేరళల్లో బాంబులు పెట్టిన ఘటనల్లో నిందితుడు. ఇతడికి రాయచోటి మహబూబ్‌బాషా వీధిలో సొంత ఇల్లు ఉంది. చీరల వ్యాపారంతో పాటు చిల్లర దుకాణం నిర్వహిస్తున్నాడు. వీరిద్దరూ అప్పుడప్పుడు కొన్ని నెలల పాటు కనిపించకుండా పోతారని, ఎవరైనా అడిగితే వ్యాపారం నిమిత్తం వెళ్లామని చెబుతారని స్థానికులు తెలిపారు.

# యశ్వంత్ కుటుంబానికి ఆసరా

## స్పందించిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ

## కలెక్టర్ చేతుల మీదుగా టిఫిన్ బండి అందజేత



గుంటూరుజూలై 2(సందేశం టైమ్స్) : గుంటూరు నగరంలోని వెంకట్రావుపేటకు చెందిన అలవాల యశ్వంత్ అనే బాలుడి కుటుంబానికి మంగళగిరికి చెందిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ఆసరాగా నిలిచింది. జీజీహెచ్ వద్ద రైల్వేస్టేషన్ వైపు ఉన్న తమ టిఫిన్ బండిని తొలగించారని, ఆస్పత్రి బయట ఎక్కడైనా కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ నాగలక్ష్మికి యశ్వంత్ అనే పదేళ్ల బాలుడు విజ్ఞప్తి చేశాడు. ఈ ఉదంతంపై మీడియాలో విస్తృత ప్రచారం కావడంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్పందించింది. టిఫిన్ బండి అందజేయాలని నిర్ణయం తీసుకుంది. కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా బాలుడి తల్లి అలవాల రాధికకు మంగళవారం టిఫిన్ బండి అందజేశారు. తమ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా కొత్త టిఫిన్ బండి అందజేసిన గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధుల సేవా కార్యక్రమాలను అభినందించారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగిన వారు సమాజం కోసం తమ సంపాదనలో కొంత భాగాన్ని కేటాయించాలన్నారు. ముఖ్యంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు దీనిని బాధ్యతగా భావించాలని సూచించారు.

# విద్యుత్ ప్రమాదాలు బాధాకరం

## నియంత్రించేందుకు చర్యలు: తనిఖీ అధికారి జి.విజయలక్ష్మి



విజయవాడ,జూలై 2(సందేశం టైమ్స్) : ఏటా విద్యుత్ ప్రమాదాలు పెరిగి ఆస్తి, ప్రాణ నష్టం జరగడం ఆందోళన కలిగిస్తోందని విద్యుత్ తనిఖీ అధికారి జి.విజయలక్ష్మి పేర్కొన్నారు. విజయవాడలోని విద్యుత్‌సౌధలో నిర్వహించిన “విద్యుత్ భద్రతా దినం”లో ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగించే ప్రతి ఒక్కరిలో భద్రతపై అవగాహన పెంచడంతో పాటు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఏటా జూన్ 26 నుంచి జూలై 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తునామని తెలిపారు. విద్యుత్ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ప్రతి ఇంటికి ఎర్తింగ్ ఇచ్చినప్పుడు రెండు ఎర్త్ ఎలక్ట్రోడ్‌లను అమర్చుకోవాలని సూచించారు. ఇళ్లలో వినియోగించే ఇన్వర్టర్లను సరైన గాలి, వెలుతురు తగిలే ప్రాంతంలో ఉంచాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే బ్యాటరీ పేలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందని ఆమె పేర్కొన్నారు. ఇళ్లపై ఏర్పాటుచేసుకునే సౌరవిద్యుత్ పలకలను నియమాలకనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పంపు సెట్లకు సంబంధించిన మోటార్ స్టార్టర్ల స్విచ్‌ల కోసం ఇనుప బోర్డును ఏర్పాటు చేయకపోవడం మంచిదని తెలిపారు. విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించే ప్రయత్నంలో చేతులతో తాకకుండా ఎండు కర్ర, ప్లాస్టిక్ వస్తువులతో తీగలను వేరు చేయాలని చెప్పారు. హైటెన్షన్ విద్యుత్ తీగల కింద భవనాలు నిర్మించొద్దని విజయలక్ష్మి హెచ్చరించారు.

# అక్కడా లేరు.. ఇక్కడా లేరు

- ◆ బడుల్లో 3.07లక్షల మంది విద్యార్థుల తగ్గుదల
- ◆ నమోదు కాకుండా ఇంతమంది ఏమైపోయారు?
- ◆ ప్రభుత్వ, ప్రైవేటు మేనేజ్‌మెంట్లలో ఒకే సరళి
- ◆ ఒకటి, ఐదు,ఆరు తరగతుల్లో భారీగా వ్యత్యాసం
- ◆ ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లోనూ అదే పరిస్థితి
- ◆ ఆన్‌లైన్ నమోదులో ఏదైనా సమస్య తలెత్తిందా?



జూలై 2(సందేశం టైమ్స్) : విద్యార్థులు ఇటు ప్రభుత్వ పాఠశాలల్లోనో, అటు ప్రైవేటు పాఠశాలల్లోనో ఎక్కడో ఒక్కచోట చదవాలి. కానీ అక్కడా, ఇక్కడా రెండు చోట్లా కనిపించకపోతే వారు ఎక్కడికి వెళ్లినట్లు? 2025–26 విద్యా సంవత్సరం ప్రారంభమై ఇరవై రోజులు గడిచిన తర్వాత కనిపిస్తున్న విద్యార్థుల నమోదు గణాంకాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్ని రకాల మేనేజ్‌మెంట్లలోనూ విద్యార్థుల సంఖ్య తక్కువగా కనిపిస్తోంది. 2024–25 విద్యా సంవత్సరంలో అన్ని మేనేజ్‌మెంట్లలో కలిపి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులు 68,29,347 మంది ఉన్నారు. ఈ ఏడాది జూన్ 30 వరకు 65,21,498 మంది పాఠశాలల్లో చేరారు. ఇంకా 3,07,849 మంది బడుల్లో చేరాల్సి ఉంది. ఒకటో తరగతిలో కొత్తగా చేరేవారు తగ్గినా పిల్లల సంఖ్య తగ్గినట్లుగా భావించవచ్చు. కానీ గతేడాది చదివి తర్వాతి తరగతికి వెళ్లాల్సిన (క్లాస్ ప్రమోషన్) విద్యార్థుల నమోదు కూడా తక్కువగానే ఉంది. ఒకటో తరగతిలో 1,47,679 మంది, నాలుగో తరగతిలో 36,444 మంది, ఐదో తరగతిలో 1,19,980 మంది, ఆరో తరగతిలో 1,07,800 మంది, ఎనిమిదో తరగతిలో 22,485 మంది విద్యార్థులు తక్కువగా నమోదయ్యారు. కొన్ని తరగతుల్లో గతేడాది కంటే విద్యార్థుల సంఖ్య పెరిగింది. రెండో తరగతిలో 61,074 మంది, మూడో తరగతిలో 1,175 మంది, ఏడో తరగతిలో 11,726 మంది, తొమ్మిదో తరగతిలో 27,721 మంది, పదో తరగతిలో 24,843 మంది పెరిగారు. మొత్తంగా 4,34,388 మంది తగ్గితే, 1,26,539 మంది పెరిగారు. కాగా ఆగస్టు వరకు ఎన్‌రోల్‌మెంట్ కొనసాగుతుంది. ఒకటో తరగతిలో చేర్చే పిల్లలను తల్లిదండ్రులు కొంత ఆలస్యంగా చేర్పిస్తూ ఉంటారు. అయితే ఈ ఏడాది ఒకటో తరగతిలో చేరేవారికి కూడా తల్లికి వందనం పథకం అమలుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఒకటో తరగతి అడ్మిషన్లు వేగంగా జరుగుతాయని భావించారు. కానీ, అవి కూడా తగ్గాయి.

# మత్స్యకారుల పంట పండింది



అచ్యుతాపురం, జూలై 2(సందేశం టైమ్స్) : వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో చాలామంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడానికి వెనుకాడుతున్నారు. అయితే అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక, ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు మంగళవారం తెల్లవారుజామున 20 ఇంజన్ తెప్పల (చిన్నసైజు బోట్లు)పై చేపల వేటకు వెళ్లారు. వారికి భారీగా చేపలు చిక్కాయి. వెళ్లిన ప్రతి తెప్పకు రూ.20 వేలకు తక్కువ లేకుండా చేపలు చిక్కాయి. పూడిమడక శివారు జాలారిపాలేనికి చెందిన ఒక మత్స్యకారుడికైతే ఒక్కొక్కటి సుమారు 110 కిలోల బరువు ఉన్న మూడు భారీ కొమ్ముకోనెం చేపలు చిక్కాయి. ఒక్కొక్క కొమ్ము కోనెం వ్యాపారులు రూ.28 వేలు చొప్పున కొనుగోలు చేశారు.

# శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం



నంద్యాల, జూలై 2(సందేశం టైమ్స్) శ్రీశైలంలో సామాన్య భక్తులకు మల్లికార్జున స్వామి ఉచిత స్పర్శ దర్శనం నుంచి ప్రారంభమైంది. ఉదయం ఆలయ అధికారులు పర్యవేక్షణలో ఉచిత దర్శనం, స్పర్శ దర్శనాలను కల్పించారు. సుమారుగా ఏడాది తరువాత శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనం సేవలు ప్రారంభం కావడం విశేషం. గతంలో మాదిరిగా మంగళ, బుధ, గురు, శుక్ర వారాల్లో మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 3:45 గంటల వరకు భక్తులకు అనుమతిస్తున్నట్టు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైల మల్లికార్జున స్వామి స్వయంగా స్పర్శించి, ఆధ్యాత్మిక అనుభూతిని ప్రతి భక్తుడు పొందాలనే భక్తుల కోరిక మేరకు కొత్తగా టోకెన్ విధానాన్ని అమలు చేశామన్నారు. అంతేకాకుండా ప్రతిరోజూ ఆఫ్‌లైన్‌లో శ్రీశైలంలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా టోకెన్లను జారీ చేస్తామన్నారు. భక్తుడి పేరు, ఆధార్, ఫోన్ నంబర్ నమోదు చేసి టోకెన్లు ఇస్తామన్నారు. స్కానింగ్ చేసిన తర్వాతే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు.

# గృహిణులతో గ్రూప్-1 దిద్దించారు

## మధుసూదన్ ఖాతా నుంచే నగదు బదిలీ

## ఆయన బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదు: పీపీ మెండ



అమరావతి, జూలై 2(సందేశం టైమ్స్) : గ్రూప్–1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడడంతోపాటు నిధులు దుర్వినియోగం చేసిన కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్(ఏ2) వేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై విజయవాడ పోలీసులు నమోదు చేసిన కేసులో ఐపీఎస్ అధికారిపీఎస్ఆర్ ఆంజనేయులు(ఏ1), మధుసూదన్(ఏ2)ను నిందితులుగా పేర్కొన్నారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మధుసూదన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం ఇటీవల విచారణకు రాగా మధుసూదన్‌కు కిడ్నీ, గాల్ బ్లాడర్‌కు సంబంధించి వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి నివేదికను కోర్టుముందు ఉంచాలని విజయవాడ జైలు సూపరింటెండెంట్‌ను హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. మంగళవారం మరోసారి విచారణకురాగా పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ) మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదన్నారు. పిటిషనర్ అకౌంట్ నుంచే చెల్లింపులు చేశారన్నారు. మధుసూదన్ తరఫున సీనియర్ న్యాయవాది వైవీ రవిప్రసాద్ వాదనలు వినిపించారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్



చౌటుప్పల్, జూలై 2(సందేశం టైమ్స్): వివిధ రోగాలతో ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్అక్తర్ అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను చైర్మన్ పరిశీలించారు. ఆస్పత్రిలోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడిక ల్ కేర్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఎక్స్‌రే తదితర వార్డులను పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవన పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆస్పత్రిలో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూ చించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆస్పత్రి నిర్వహణ తీరు సం తృప్తికరంగా ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారిలో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి పాలియేటివ్ కేర్ ద్వారా ఆసుపత్రిలో రోగుల కు మంచి సేవలు అందిస్తున్నారని, ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉన్న వారికి సైతం వారి ఇంటి దగ్గర మెరుగైన వైద్యం అందించడం అభినందనీయమన్నా రు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చైర్మన్‌ను ఆదేశించారు. తమ పరిశీలనలో గుర్తించిన అంశాలపై అవసరమైతే ప్రభుత్వానికి సూచనలు చే స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో య శోద, వైద్యులు అలివేలు, చింతకింది కాటంరాజు, అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు వసతులు



ఎదులాపురం, జూలై 2(సందేశం టైమ్స్) : ప్రభుత్వ విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వసతులు కల్పించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. పట్టణంలోని బీసీ గురుకులంతోపాటు కోలాం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ముందుగా న్యూ హౌజింగ్ బోర్డులోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల, కళాశాలను సందర్శించారు. అకడ విద్యార్థుల సంఖ్య, అందుతున్న విద్య తదితర వాటి గురించి ప్రిన్సిపల్ కీర్తిని అడిగి తెలుసుకున్నారు. అకడి నుంచి జగ్జీవన్‌రామ్ చౌక్ లోని కోలాం ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. ప్రతిపక్షంగా తమ బాధ్యతలో భాగంగా సమస్యలను తెలుసుకుంటూ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రస్తవించేలా పాఠశాలలు, గురుకులను సందర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అజయ్, పవన్ నాయక్, రంగినేని శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ అప్పగింత వేగవంతం చేయాలి



వనపర్తి రూరల్/ కొత్తకోట,జూలై 2(సందేశం టైమ్స్) : కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు. వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట మండలాల్లోని రైస్‌మిల్లులను ఆయన తనిఖీ చేశారు. వనపర్తి మండలంలోని కిష్టగిరిలో లక్ష్మీ నరసింహ ఇండస్ట్రీస్‌ను జిల్లా మేనేజర్, సివిల్ సప్లై సీఎస్ జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ బాలు నాయక్‌తో కలిసి తనిఖీ చేశారు. సీఎంఆర్ అప్పగింత ప్రస్తుత స్థితిని పరిశీలించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, బియ్యం అప్పగింతలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ అప్పగింత పూర్తి చేయాలని సూచించారు. అందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందించడం ఎంత ముఖ్యమో వివరించారు. అనంతరం కొత్తకోట మండలంలోని మున్మునిపల్లి, సంకిరెడ్డిపల్లి గ్రామాల శివారులోని ఆగ్రో ఇండస్ట్రీస్, కొట్టం రైస్ మిల్లులను తనిఖీ చేశారు. సీఎంఆర్ అప్పగింతలో మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# న్యాయం కోసం వెళ్తే పట్టించుకోని పోలీసులు..?

## మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్యాయత్నం



గద్వాల జూలై 2(సందేశం టైమ్స్) 'సామాన్యులకు అండగా ఉంటాం.. ఫ్రెండ్లీగా ఉంటాం.. వారికి న్యాయం చేయడమే మా విధ్యుక్త ధర్మం' లాంటి మాటలు పోలీసుల నోటి వెంట తరచూ వింటూ ఉంటాం. కానీ స్టేషను మెట్లు ఎక్కాలంటే సామాన్యులకే కాదు, విద్యావంతులకు కూడా భయమే. అవతలి వైపు రాజకీయ పలుకుబడి, డబ్బు ఉంటే పోలీసు స్టేషన్‌లో న్యాయం సంగతి మర్చిపోవాల్సిందే అనే విమర్శలు ఉన్నాయి. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన ఓ యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకపోవడంతో మనస్తాపానికి గురైన ఆ యువకుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కుచినెర్ల గ్రామానికి చెందిన చిన్నతాయప్పకు చెందిన కొంత పొలాన్ని దాయాదులకు విక్రయించాడు. జూన్ 29న విక్రయించిన పొలం తక్కువ ఉందని దాయాదులు చిన్న తాయప్ప కుమారుడు నాగరాజును నిలదీశారు. ఈ క్రమంలో పెద్ద తాయప్ప, మల్లయ్య కుమారులైన అంజనప్ప, కొండప్ప దాడి చేయగా.. గాయపడిన బాధితుడు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల సూచన మేరకు బాధితుడు గద్వాల దవాఖానలో మెడికల్ రిపోర్ట్ తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా కేసు నమోదు చేయలేదు. దీంతో చేసేదేమి లేక నాగరాజు తిరిగి ఇంటికి వెళ్లాడు.

# దేవాదాయ శాఖలో సొమ్మొకరిది... సోకొకరిది!



హైదరాబాద్, జూలై 2(సందేశం టైమ్స్) : దేవాదాయ శాఖలో అధికారుల తీరు ఇష్టారాజ్యంగా మారింది. తాజాగా అధికారులు తీసుకున్న మరో నిర్ణయం వివాదాస్పదంగా మారింది. అర్చక, ఉద్యోగులు, వారి కుటుంబం సంక్షేమానికి మాత్రమే ఉపయోగించాల్సిన వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు నిధుల్ని ప్రధాన కార్యాలయంలో ఏసీలు, కూలర్లు కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇది తగదని కొందరు అధికారులు వారించడంతో విషయం తాత్కాలికంగా వాయిదా పడింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వాటాగా వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డుకు రూ. 69 కోట్ల నిధులు జమయ్యాయి. ఈ మొత్తానికి బ్యాంకు వడ్డీతో కలిపి ప్రస్తుతం రూ. 240 కోట్లు వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు ఖాతాలో ఉన్నాయి. దేవాదాయ శాఖ నూతన డైరెక్టర్ వచ్చిన తర్వాత 28 మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కొద్ది రోజుల క్రితం రూ.33 లక్షల ఆర్థిక సహాయం మంత్రి చేతుల మీదుగా అందించారు. నిబంధనల ప్రకారం ట్రస్ట్ బోర్డు నిధులు ఉద్యోగుల సంక్షేమం కోసం, పదవీ విరమణ అనంతరం వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు మాత్రమే ఉపయోగిస్తారు.

# చిట్టీలు, అధిక వడ్డీల పేరిట రూ.1.50కోట్లు వసూలు



మిర్యాలగూడ జూలై 2(సందేశం టైమ్స్) : చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ, అధిక వడ్డీ ఇస్తామంటూ అప్పు తీసుకుని రూ. 1.50కోట్లు సొంతానికి వాడుకున్న నిర్వాహకుడిని, దివాళా పిటీషన్ (ఐపీ) పెట్టేందుకు సహకరించిన మరో ముగ్గురిని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టూటౌన పోలీసులు అరెస్టు చేశారు. టూటౌన పోలీస్‌స్టేషనలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమనర్సయ్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కటకం సైదిరెడ్డి కొన్నేళ్లుగా పట్టణంలోని శాంతినగర్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటూ బియ్య వ్యాపారం చేస్తూ స్థానికులకు సన్నిహితంగా మెలిగేవాడు. దీంతోపాటు అనుమతి లేకుండా సంతోష్‌నగర్, శాంతినగర్, రెడ్డికాలనీల్లో రూ.5లక్షల నుంచి రూ.10లక్షల విలువైన చిట్టీ వ్యాపారం నడుపుతున్నాడు. 42మంది వినియోగదారుల నుంచి వసూలు చేసిన చిట్టీ డబ్బులతోపాటు మరికొంతమందికి అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్న నగదు మొత్తం రూ. 1.50కోట్లు వారికి చెల్లించాల్సి ఉంది. తీసుకున్న అప్పు, చిట్టీల డబ్బు చెల్లింపును ఏదాదిగా వాయిదా వేస్తున్నాడు. ఈ నేపథ్యంలో జూన 17వ తేదీన శాంతినగర్‌లో ఉంటున్న సైదిరెడ్డి ఇంటికి తాళం వేసి ఉండటం, ఫోన స్విచ ఆఫ్‌లో ఉండటంతో బాధితులు జూన 24వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు సైదిరెడ్డి రూ. 1.50కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ విషయమై గతంలో ప్రశ్నించినపుడు తమను బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం



భువనగిరి, జూలై 2(సందేశం టైమ్స్) నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎం.హనుమంతరావు హెచ్చరించారు. కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని, జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. చట్ట విరుద్ధం గా స్కానింగ్ చేసినట్లు నిరూపణ అయితే అనుమతు లు రద్దుచేసి జరిమానాతోపాటు క్రిమినల్ చర్యలు తీ సుకుంటామన్నారు. లింగ నిర్ధారణ ఫిర్యాదులకోసం టోల్ ఫ్రీ నెం:8074261809కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం డాక్టర్స్ డే కేక్ కట్‌చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఏ.భాస్కరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.మనోహర్,అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, డి ప్యూటీ డీఎంహెచ్‌వోలు యశోద, శిల్పిని తదితరులున్నారు.



# క్రీడావార్తలు



## ఆ రోజే నా కెరీర్ క్లోజ్..
## ధవన్ షాకింగ్ కామెంట్స్!




భారత జట్టులో స్థానాన్ని పదిలం చేసుకోవడం అంత సులువు కాదు. ఎంతటి ప్రతిభావంతుడైన ప్లేయర్ అయినా నిలకడగా రాణిస్తూ, జట్టు అవసరాలకు తగ్గట్లు పెర్ఫార్మ్ చేస్తూ పోతే తప్ప బెర్త్ పక్కా అని చెప్పలేం. సీనియర్లకూ ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు విఫలమైనా ఎక్కువ అవకాశాలు వస్తాయి. కానీ ప్రత్యామ్నాయాలు ఉంటే వాళ్లనూ కొన్నాళ్లకు పక్కనబెట్టేస్తారు. టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధవన్ విషయంలోనూ ఇదే జరిగింది. దాదాపు దశాబ్ద కాలం పాటు భారత జట్టులో ఓపెనర్‌గా అదరగొట్టిన ధవన్.. ఒక్క డబుల్ సెంచరీ దెబ్బకు టీమ్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని స్వయంగా అతడే రివీల్ చేశాడు. ఇంతకీ ధవన్ ఏమన్నాడంటే.. టీమిండియా తరఫున ఓపెనర్‌గా ఎన్నో బ్యూటిఫుల్ ఇన్నింగ్స్‌లు ఆడిన ధవన్.. ఒక దశలో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. అదే సమయంలో యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సూపర్బ్ నాక్స్‌తో ఆకట్టుకున్నాడు. ఇదే క్రమంలో అతడు డబుల్ సెంచరీ కొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌తో తన కెరీర్ ముగింపు దశకు చేరుకుందని భావించానని తన ఆత్మకథ ది వన్‌లో ధవన్ ప్రకటించాడు. ఇషాన్ ఇన్నింగ్స్ చూసి నీ కెరీర్ ఆఖరి స్టేజ్‌కు వచ్చేసిందని తన అంతరాత్మ నుంచి ఒక ఇన్నర్ వాయిస్ వినిపించిందన్నాడు.

## పంత్ బ్యాటింగ్‌కు ఫిదా..
## స్టోక్స్ మాటలు వింటే గూస్‌బంప్స్!

భారత జట్టు వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ కెరీర్‌లో బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడు. రీఎంట్రీ తర్వాత కొన్నాళ్లు పేలవ ఫామ్, ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడిన పంత్.. ఈ మధ్య కాలంలో చెలరేగి ఆడుతున్నాడు. ఐపీఎల్-2025 ఆఖర్లో ఫామ్‌ను అందుకున్న ఈ పించ్ హిట్టర్.. దీన్నే ఇంగ్లండ్ పర్యటనలోనూ కొనసాగిస్తున్నాడు. స్టోక్స్ సేనతో లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 2 సెంచరీలతో దుమ్మురేపాడు పంత్. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాల మోత మోగించాడు. భారీ షాట్లతో ఆతిథ్య జట్టు బౌలర్లను బెంబేలెత్తించాడు. అతడి బ్యాటింగ్‌పై తాజాగా స్పందించాడు బెన్ స్టోక్స్. ఇంతకీ ఇంగ్లండ్ కెప్టెన్ ఏమన్నాడంటే..
'రిషబ్ పంత్ బ్యాటింగ్ అంటే నాకు చాలా ఇష్టం. అతడి ఆటను బాగా ఆస్వాదిస్తుంటా. 3 ఫార్మాట్లలోనూ అతడు అదరగొడుతున్నాడు. ఫార్మాట్‌కు తగ్గట్లు టెక్నిక్‌లో స్వల్ప మార్పులు చేసుకొని రఫ్ఫాడిస్తున్నాడు. పంత్ లాంటి ప్లేయర్లు చాలా అరుదు. ఇలాంటి వారికి లైసెన్స్ ఇచ్చి స్వేచ్ఛగా ఆడమని ప్రోత్సహించడం మంచి విషయం. టీమిండియా అదే చేసింది. దాని రిజల్ట్ అందరమూ చూస్తున్నాం. గత వారం పంత్ ఎలా బ్యాటింగ్ చేశాడో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు' అంటూ భారత బ్యాటర్‌ను ప్రశంసల్లో ముంచెత్తాడు స్టోక్స్. ఒకే మ్యాచ్‌లో 2 సెంచరీలు కొట్టడం మామూలు విషయం కాదని.. పంత్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందేనన్నాడు బెన్ స్టోక్స్. రిషబ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఔట్ చేసేందుకు




కొన్ని చాన్సులు వస్తాయని, క్యాచులకు ఆస్కారం ఉంటుందని ఎదురు చూశామని తెలిపాడు. అయితే పంత్ పెద్దగా చాన్స్ ఇవ్వకుండా తన శైలిలో ఆడుతూ పోయాడని స్టోక్స్ పేర్కొన్నాడు. అతడో ప్రమాదకర బ్యాటర్ అని.. క్రీజులో పాతుకుపోతే ఏం అవుతుందో తమకు బాగా తెలుసునని ఇంగ్లండ్ కెప్టెన్ వ్యాఖ్యానించాడు. అయితే పంత్‌కు స్టోక్స్ ఇంత హైప్ ఎందుకు ఇస్తున్నాడని నెటిజన్స్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పొగడ్తల వెనుక ఏదైనా స్కెచ్ ఉందా? ప్రశంసల మాయలో పడేసి అతడ్ని ఔట్ చేయాలని చూస్తున్నారా? అని కామెంట్స్ చేస్తున్నారు.

## బుమ్రా ఆడేనా




బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఏకంగా ఐదు శతకాలు నమోదైనా.. టీమిండియాకు నిరాశ తప్పలేదు. ఈనేపథ్యంలో గిల్ సేన బుధవారం నుంచి ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టుకు సిద్ధమైంది. అంతకంటే ముందు జట్టు కూర్పుపై అత్యంత ఆసక్తి నెలకొంది. హెడింగ్లేలో పేసర్ బుమ్రా మాత్రమే ఆకట్టుకోగా..అతనికి వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కింద ఈ టెస్టుకు విశ్రాంతినిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అసలే బలహీనంగా కనిపిస్తున్న బౌలింగ్ విభాగంలో బుమ్రా లేకపోతే పరిస్థితేమిటి? అని సర్వత్రా చర్చ జరుగుతోంది. అయితే బుమ్రా జట్టు ఎంపికకు అందుబాటులోనే ఉంటాడని కెప్టెన్ గిల్ తేల్చాడు. కానీ మ్యాచ్ రోజు ఉదయం పిచ్ పరిస్థితిని చూశాకే అతడి ప్రాతినిథ్యంపై నిర్ణయానికి వస్తామని పేర్కొన్నాడు. ఈ సిరీసకు ముందే బుమ్రా మూడు టెస్టులు మాత్రమే ఆడతాడని కోచ్ గంభీర్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ తొలి టెస్టు పరాజయం తర్వాత అతడు లేకుండా రెండో మ్యాచ్‌కు వెళ్లడం సరైన నిర్ణయం అనిపించుకోదని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు ఆతిథ్య ఇంగ్లండ్ మాత్రం ఎలాంటి మార్పుల్లేకుండా ఇప్పటికే తుది జట్టును కూడా ప్రకటించింది. మరోవైపు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో భారత్ ఇప్పటివరకు గెలిచిందిలేదు.

## క్రీడలకు కొత్త జోష్




న్యూఢిల్లీ: కొత్త జాతీయ స్పోర్ట్స్ పాలసీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నూతన క్రీడా పాలసీకి 'ఖేలో భారత్ నీతి' అని నామకరణం చేశారు. 2047 నాటికి ప్రపంచంలో టాప్-5 క్రీడా దేశాల్లో భారత్ ఒకటిగా నిలబడాలనే లక్ష్యంతో ఈ పాలసీని రూపొందించినట్టు ప్రధాని మోదీ తెలిపారు. కొత్త పాలసీలో ఐదు ప్రధాన అంశాలను పొందుపరిచారు. ప్రపంచ వేదికలపై సత్తా చాటడం, ఆర్థిక అభివృద్ధిలో క్రీడారంగం భాగస్వామ్యం, సామాజిక అభివృద్ధిలో క్రీడల పాత్ర, ప్రజా ఉద్యమంగా క్రీడూాలు, జాతీయ విద్యా విధానంలో క్రీడలకు చోటు అనే ఐదు అంశాలకు కొత్త పాలసీలో ప్రాధాన్యత ఇచ్చారు. ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించడం, క్రీడా సంబంధిత పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక అభివృద్ధికి దోహదం, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలు, మహిళలను క్రీడారంగంలో రాణించేందుకు ప్రోత్సహించడం, జాతీయ విద్యా విధానంలో క్రీడలను తప్పనిసరి అధ్యాయంగా చేర్చడం, ఇవన్నీ అమలయ్యేందుకు ప్రత్యేక పరిపాలన వ్యవస్థను రూపొందించాలనే అంశాలకు పాలసీలో ప్రాముఖ్యత ఇచ్చారు. 1984లో తొలిసారి...: స్పోర్ట్స్ పాలసీ 1984లో తొలిసారి అమల్లోకి రాగా 2001లో చివరిసారిగా ఆధునీకరించారు. 2014 తర్వాత బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఖేలో ఇండియా, టాప్స్ వంటి పథకాలను ప్రవేశపెట్టారు. 2028లో జరిగే తదుపరి ఒలింపిక్స్‌లో భారత పతకాల సంఖ్య రెండు అంకెలకు చేరాలని కేంద్ర క్రీడాశాఖ లక్ష్యంగా పె ట్టుకుంది. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కో సం కూడా భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

## నెలకు రూ 4 లక్షలు చెల్లించాలి



కోల్‌కతా: విడాకుల కేసులో టీమిండియా ఆటగాడు మహ్మద్ షమికి హైకోర్టులో గట్టిఎదురుదెబ్బ తగిలింది. నిర్వహణ ఖర్చుల కింద మాజీ భార్య హసీన్ జహా, కుమార్తెకు కలిపి నెలకు రూ. 4 లక్షలు చెల్లించాలని కోర్టు తీర్పు చెప్పింది. ఇందులో హసీన్‌కు రూ. 1.5 లక్షలు, కూతురికి రూ. 2.50 లక్షలు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లా కోర్టు జహాకు రూ. 50 వేలు, అతడి కూతురుకు రూ. 80 వేలు చెల్లించాలని తీర్పు నిచ్చింది. దీన్ని జహా హైకోర్టులో సవాల్ చేసింది.

## పెగులా జ్వెరెవ్‌కు షాక్



%లండన్: వింబుల్డన్‌లో రెండో రోజు సీడెడ్ ప్లేయర్లకు చుక్కెదురైంది. పురుషుల, మహిళల విభాగా ల్లో మూడో సీడ్ క్రీడాకారులు అలెగ్జాండర్ జ్వెరెవ్, జెస్సికా పెగు లా, ఐదో సీడ్ క్విన్‌వెన్ జాంగ్‌లకు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. అయితే, టాప్ సీడ్ జానిక్ సినర్, డిఫెండింగ్ చాంప్ బార్బరా క్రెజికొవా, స్వియటెక్ అలవోకగా రెండో రౌండ్‌కు చేరుకొన్నారు. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్‌లో పెగులా (అమెరికా) 2-6, 3-6తో ఎలిజబెత్ కికియారిటో (ఇటలీ) చేతిలో, చైనా ప్లేయర్ క్విన్‌వెన్ జాంగ్ 5-7, 6-4, 1-6తో సినియకొవా (చెక్) చేతిలో, 15వ సీడ్ ముచోవా 5-7, 2-6తో వాంట్ (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. కాగా, 8వ సీడ్ స్వియటెక్ 7-5, 6-1తో కుదెర్మెటోవాపై, 17వ సీడ్ క్రెజికొవా 3-6, 6-2, 6-1 అలెగ్జాండ్రా (ఫిలిప్పీన్స్)పై, ఆండ్రీవ 6-3, 6-3తో మయర్ షరీఫ్‌పై, కసట్‌కినా (ఆస్ట్రేలియా) 7-5, 6-3 ఎమిలియానా (కొలంబియా)పై, అలెగ్జాండ్రోవా 6-2, 7-5తో ప్రిసిల్లాపై, సంసనోవా 6-3, 6-2తో జాయింట్‌పై, నవారో 6-3, 6-1తో క్విటోవా (చెక్)పై గెలిచారు.

## ఆ ఒక్కడ్ని ఔట్ చేస్తే చాలు..
## టీమిండియాకు పఠాన్ సూచన!

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ సమరానికి సిద్ధమవుతోంది టీమిండియా. సిరీస్‌లో బోణీ కొట్టాలని చూస్తున్న గిల్ సేన.. ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో ఉంది. ఒకవేళ ఇక్కడ ఓడితే సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఎలాగైనా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో గెలిచి తీరాలనే పంతంతో కనిపిస్తోంది భారత్. అయితే రెండు విషయాలు జట్టును కలవరపరుస్తున్నాయి. అందులో ఒకటి బౌలింగ్ వైఫల్యం, మరొకటి ఇంగ్లండ్ బ్యాటింగ్ యూనిట్. జస్‌ప్రీత్ బుమ్రా తప్పితే మిగతా బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. అటు ప్రత్యర్థి జట్టులోని ఓ బ్యాటర్ మనకు శనిలా దాపురించాడు. ఈ విషయంపై వెటరన్ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. అతడేం అన్నాడంటే.. ఈజీగా దొరికిపోతాడు..ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేయడం మీద భారత జట్టు ఫోకస్ చేయాలన్నాడు పఠాన్. అతడ్ని ఔట్ చేస్తే సగం పని పూర్తయినట్లేనని చెప్పాడు. 'ఇంగ్లండ్ జట్టులో మోస్ట్ డేంజరస్ బ్యాటర్ బెన్ డకెట్ ఉన్నాడు. అతడు లీడ్స్ టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ బాదాడు. భారత జట్టుపై అతడు ఇప్పటికే 500కి పైగా పరుగులు కొట్టాడు. అతడు టీమిండియాకు తలనొప్పిగా మారాడు. బుమ్రా-జడేజా బౌలింగ్‌లోనూ తడబాటు, భయం లేకుండా




బ్యాటింగ్ చేశాడు. భారత జట్టు అతడ్ని ఔట్ చేయడం మీద దృష్టి పెట్టాలి. అతడి కోసం ప్రత్యేకమైన వ్యూహాలు సిద్ధం చేసుకోవాలి. అతడికి ఫుల్ లెంగ్త్‌లో బంతులు వేస్తూ ఊరించాలి. హిట్టింగ్ చేయించి ఔట్ చేయాలి. ఎల్‌బీడబ్ల్యూ రూపంలోనూ అతడ్ని పెవిలియన్‌కు పంపించొచ్చు. ఒకే లెంగ్త్‌లో బంతులేస్తే ఈజీగా దొరికిపోతాడు' అని ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు.

# బిజినెస్



## కీలక ఖనిజాలపై ఎన్ఎండీసీ దృష్టి




ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఎండీసీ విదేశాల్లో కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ఆఫ్రికా, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాల్లో ఇప్పటికే దుబాయ్‌లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసింది. ఈ కార్యాలయం ద్వారా ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లోని కీలక ఖనిజ ఉత్పత్తి కంపెనీలపై దృష్టి పెడుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో కోకింగ్ కోల్, చిలీ, ఆఫ్రికా దేశాల్లో లిథియం, ఇనుప ఖనిజం, రాగి, కోబాల్ట్ గనుల కోసం ఎన్ఎండీసీ అన్వేషిస్తోంది.ధరల తగ్గింపు: టన్ను ఇనుప ఖనిజం (లంప్) ధరను రూ.6,300 నుంచి రూ.5,700కు, ఫైన్స్ క్వాలిటీ ఖనిజం ధరను రూ.5,350 నుంచి రూ.4,850కి తగ్గించినట్టు ఎన్ఎండీసీ ప్రకటించింది.

## పసిడి ప్రియులకు షాక్..
## మళ్లీ పెరిగిన బంగారం ధరలు..




గత కొన్ని రోజుల నుంచి బంగారం ధరలు బాగా తగ్గుతూ వచ్చాయి. గత నెలలో స్వచ్ఛమైన బంగారం లక్ష దగ్గర ట్రేడ్ అయింది. దిగువ, మధ్య తరగతి వాళ్లకు షాక్ ఇచ్చింది. అయితే, తర్వాతి నుంచి ధరలు తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 98 వేల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇప్పటికి బంగారం ధరలు తగ్గినా.. భవిష్యత్తులో లక్ష దాటే అవకాశం కనిపిస్తోంది. నేటి బంగారం ధరలు ఇలా..భాగ్య నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,200 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,400 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 73,800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,410 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,210 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 73,810 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

వెండి ధరలు ఇలా .. మొన్నటి వరకు బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, ఈ రోజు వెండి ధరలు కూడా అనుకోని షాక్ ఇచ్చాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12,000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 12,010 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,20,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## రద్దీ వేళల్లో చార్జీలు పెంచుకోవచ్చు..
## కేంద్రం నిర్ణయంతో..




ఓలా, ఉబర్ వంటి యాప్ ఆధారిత క్యాబ్ సర్వీసులు తమ కస్టమర్లకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రద్దీగా ఉన్న సమయాల్లో రేట్లు పెంచుకోవచ్చంటూ.. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ.. మోటార్ వెహికిల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం రద్దీగా ఉన్న వేళ్లలో బేస్ ఛార్జీల్లో సగం సర్‌ఛార్జీ కింద పెంచుకునేందుకు అనుమి ఇచ్చింది. వివరాల్లోకి వెళితే..కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ.. మోటార్ వెహికిల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్ Motor Vehicle Aggregator Guidelines 2025) ప్రకారం.. రద్దీగా ఉన్న సమయాల్లో చార్జీలు పెంచుకోవచ్చి తెలిపింది. ప్రస్తుతం ట్రాఫిక్ సమయాల్లో బేస్ రేటుపై 1.5 శాతం తీసుకునేందుకు అవకాశం ఉంది. ప్రస్తుత ఆదేశాల మేరకు.. దీన్ని రెండింతలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు 200 శాతం పెంచుకునే అవకాశం కల్పించింది. అంతకు ముందు ఈ చార్జీ 150 శాతంగా ఉండేది. అలాగే సాధారణ వేళల్లోనూ యాభై శాతం మించకుండా ఛార్జీలు పెంచుకునేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. అయితే మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదన్న షరతు విధించింది. కొత్త నిబంధనల ప్రకారం కారణం లేకుండా డ్రైవర్ రైడ్‌ను క్యాన్సిల్ చేస్తే 10 శాతం ఫైన్ విధించవచ్చు. సుమారు రూ. 100 కు మించకుండా ఫైన్ వేయవచ్చని గైడ్‌లైన్స్‌లో సూచించింది. ఇదే నిబంధన కస్టమర్లకు కూడా వర్తిస్తుంది.

## రూ.11. 65 లక్షల కోట్లు..
## రెమిటెన్స్‌ల్లో సరికొత్త రికార్డు

### గత ఆర్థిక సంవత్సరం రెమిటెన్స్‌ల్లో సరికొత్త రికార్డు
### 8 ఏళ్లలో రెట్టింపైన నిధులు





న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ప్రవాస భారతీయులు స్వదేశానికి రికార్డు స్థాయిలో 13,546 కోట్ల డాలర్ల (దాదాపు రూ.11.65 లక్షల కోట్లు) నిధులు పంపారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం.. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే, దేశంలోకి రెమిటెన్స్‌లు 14 శాతం పెరిగాయి. 8 ఏళ్ల క్రితం (2016-17 ఆర్థిక సంవత్సరం) వచ్చిన 6,100 కోట్ల డాలర్ల (రూ.5.25 లక్షల కోట్లు) రెమిటెన్స్‌లతో పోలిస్తే రెట్టింపునకు పైగా పెరిగాయి. మరిన్ని విషయాలు..ప్రపంచంలో అత్యధిక రెమిటెన్స్‌లు అందుకున్న దేశాల్లో భారత్ మరోసారి తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. ఈ విషయంలో భారత్ పదేళ్లకు పైగా కాలంగా నం.1 స్థానంలో ఉంది.గత ఆర్థిక సంవత్సరంలో లక్ష కోట్ల డాలర్లుగా నమోదైన కరెంట్ ఖాతా నిధుల రాకలో 10 శాతానికి పైగా వాటా రెమిటెన్స్‌లదే.ఆర్‌బీఐ రీసెర్చ్ ప్రకారం.. మొత్తం రెమిటెన్స్‌లో 45 శాతం అమెరికా, బ్రిటన్, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచే వస్తున్నాయి. గతంలో అధిక రెమిటెన్స్‌లు సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాల నుంచి వచ్చేవి. గడిచిన కొన్నేళ్లలో గల్ఫ్ దేశాల వాటా క్రమంగా తగ్గుతూ వస్తోంది. భారత వృత్తి నిపుణులు అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోతుండటం ఇందుకు కారణం.రెమిటెన్స్‌లు మన వాణిజ్య లోటును తగ్గించడంలో, ఆర్థిక వ్యవస్థ బలోపేతంలోనూ ముఖ్య భూమిక పోషిస్తున్నాయి. 2024-25లో మన వాణిజ్య లోటు 28,700 కోట్ల డాలర్లు. ఈ లోటులో 47 శాతం వరకు రెమిటెన్స్‌లతో పూడ్చుకోవచ్చన్నమాట.

## బిగ్ రిలీఫ్..
## భారీగా తగ్గనున్న నిత్యావసర ధరలు..




దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పబోతోంది. పలు నిత్యావసర వస్తువులపై ఉన్న గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్‌ను తగ్గించనుంది. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను తొలగించాలని కేంద్రం భావిస్తోందట. అలా కుదరకపోతే 12 శాతాన్ని 5 శాతానికి కుదించాలని చూస్తోందట. ప్రస్తుతం 12 శాతం జీఎస్టీ స్లాబ్‌లో దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారు ఉపయోగించే నిత్యావసర వస్తువులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటి జీఎస్టీలో మార్పులు తీసుకువస్తే.. ఆ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయి. ప్రభుత్వం వేల కోట్ల భారం.. 12 శాతం శ్లాబ్‌లో మార్పులు తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వంపై వేల కోట్ల భారం పడనుంది. దాదాపు 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్ల ఆర్థిక భారం పడనుంది. అయినప్పటికి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఈ మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. వస్తువుల వినియోగాన్ని మరింత పెంచే ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతోంది. వస్తువుల ధరలు తగ్గితే.. అమ్మకాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అమ్మకాలు పెరిగితే.. జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని అనుకుంటోంది. ఇక, జీఎస్టీలో మార్పుల గురించి కొద్దిరోజుల క్రితమే ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ హింట్ ఇచ్చారు. మధ్య తరగతి కుటుంబాలకు ఊరట నిచ్చేలా జీఎస్టీలో మార్పులు ఉంటాయని చెప్పారు.

## మహీంద్రా జోరు...
## జూన్‌లో వాహన, ట్రాక్టర్ల విక్రయాల్లో బలమైన వృద్ధి!




హైదరాబాద్: ప్రముఖ వాహన తయారీ సంస్థ మహీంద్రా మహీంద్రా, జూన్ 2025లో తమ మొత్తం వాహన విక్రయాల్లో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. ట్రాక్టర్ల అమ్మకాల్లోనూ కంపెనీ అద్భుతమైన పనితీరు కనబరిచింది. మొత్తం మీద ఆటోమొబైల్, వ్యవసాయ పరికరాల విభాగాల్లో బలమైన వృద్ధిని సాధించినట్లు సంస్థ వెల్లడించింది.మహీంద్రా %�d% మహీంద్రా జూన్ 2025లో మొత్తం 78,969 వాహనాలను విక్రయించింది. ఇది గతేడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఇందులో ఎగుమతులు కూడా కలిసి ఉన్నాయి. ఈ వృద్ధికి ప్రధాన కారణం యుటిలిటీ వెహికల్స్ (ఎస్‌యూవీ) విభాగం. దేశీయ మార్కెట్‌లో ఎస్‌యూవీ విక్రయాలు 18 శాతం పెరిగి 47,306 యూనిట్లకు చేరాయి. ఈ త్రైమాసికం ఎస్‌యూవీలకు సంబంధించి అత్యధిక విక్రయాలు నమోదైన త్రైమాసికం అని కంపెనీ ఆటోమోటివ్ విభాగం సీఈఓ నళినీకాంత్ తెలిపారు. వాణిజ్య వాహనాల దేశీయ విక్రయాలు 20,575 యూనిట్లుగా నమోదయ్యాయి. 3 చక్రాల వాహనాల (ఎలక్ట్రిక్ 3వీలతో సహా) విక్రయాలు 37 శాతం పెరిగి 8,454 యూనిట్లకు చేరాయి. మొత్తం ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే 1 శాతం పెరిగి 2,634 యూనిట్లుగా నమోదయ్యాయి.మహీంద్రా వ్యవసాయ పరికరాల వ్యాపారం (%ఖీజుదీ%) జూన్ 2025లో దేశీయ ట్రాక్టర్ల విక్రయాల్లో 13 శాతం వృద్ధిని సాధించింది. మొత్తం 51,769 ట్రాక్టర్లను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. జూన్ 2024లో ఇదే సంఖ్య 45,888 యూనిట్లుగా ఉంది. ఎగుమతులతో సహా మొత్తం ట్రాక్టర్ల విక్రయాలు 53,392 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇది గతేడాది 47,319 యూనిట్ల కన్నా 13 శాతం అధికం. ఎగుమతులు సైతం 13 శాతం పెరిగి 1,623 యూనిట్లకు చేరాయి. మహీంద్రా %�d% మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ విజయ్ నక్రా మాట్లాడుతూ.. రబీ పంట కోతల నుండి లభించిన నగదు, రుతుపవనాల విస్తృత విస్తరణ కారణంగా జూన్‌లో పరిశ్రమ వృద్ధి సాధించిందని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో ఎస్‌బీఐ గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్




హైదరాబాద్ సహా కోల్‌కతాలో రెండు గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్స్ (జీటీఎఫ్‌సీ)ను ప్రారంభించింది. ఈ కేంద్రాల ద్వారా ఎగుమతి, దిగుమతిదారులకు త్వరితగతిన అవసరమైన అందించనున్నట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. అంతర్జాతీయ బ్యాంకింగ్ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మకంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అంతర్జాతీయ వాణిజ్యం రోజురోజుకి డిజిటలైజ్ అవుతోంది. దీంతో మారుతున్న జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య అవసరాలకు అనుగుణంగా బ్యాంక్ ఫైనాన్స్ సామర్థ్యాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ రెండు కేంద్రాల ద్వారా ఆ లక్ష్యం నెరవేరుతుందని శెట్టి తెలిపారు. సెప్టెంబరు నుంచి మెరుగైన లాభాలు: ఆర్‌బీఐ రెపో రేటు తగ్గింపుతో ప్రస్తుతం బ్యాంకుల లాభాలపై ఒత్తిడి ఉన్న మాట నిజమేనని ఎస్‌బీఐ ఛైర్మన్ శెట్టి చెప్పారు. అయితే సెప్టెంబరు తర్వాత బ్యాంకుల లాభాలు మళ్లీ గాడిలో పడతాయని ఆశిస్తున్నట్లు ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. న

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006